# నమస్తే తెలంగాణ

ఆదివారం
SUNDAY
2.6.2024

హైదరాబాద్ HYDERABAD

పేజీలు: 14+4+ 32 పేజీల ఆదివారం అనుబంధం
Pages: 14+4+ 32 Pages SUNDAY supplement

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 359 ‖ వెల (Price) రూ.8.00

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు
సంబంధించిన మెటీరియల్
నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..




శనివారం సాయంత్రం తెలంగాణ సెక్రటేరియట్- అమరజ్యోతి సర్కిల్ వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న తెలంగాణ వాదులు, బీఆర్ఎస్ కార్యకర్తలు (ఇన్‌సెట్లో) గన్‌పార్క్‌లో కొవ్వొత్తుల ర్యాలీని ప్రారంభిస్తున్న కేసీఆర్

## దశాబ్ది తెలంగాణ విజయ దుందుభి

**మూడు రోజుల వేడుకలను ప్రారంభించిన బీఆర్ఎస్**

**తొలిరోజు అమరుల త్యాగాల యాదితో ప్రారంభం**

**గన్‌పార్క్ అమరుల స్థూపం వద్ద కేసీఆర్ ఘన నివాళి**

**సెక్రటేరియట్ అమరజ్యోతి వరకు కొవ్వొత్తుల ర్యాలీ**

**భారీగా తరలివచ్చిన జనం.. హోరెత్తిన నినాదాలు**

**ఉద్యమ ఘట్టాల్ని గుర్తుచేసుకున్న తెలంగాణవాదులు**

**రాష్ట్ర ప్రజలకు దశాబ్ది వేడుకల శుభాకాంక్షలు: కేసీఆర్**

తెలంగాణ పదేండ్ల పండుగ సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహించనున్న వేడుకలను బీఆర్ఎస్ శనివారం ప్రారంభించింది. అమరులను స్మరిస్తూ.. ఉద్యమ ఘట్టాలను గుర్తుచేసుకుంటూ తొలిరోజు కార్యక్రమమంతా ఉద్వేగంగా సాగింది. గన్‌పార్క్‌లోని అమరుల స్థూపం వద్ద బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళులర్పించారు. వేలాదిగా తరలివచ్చిన ప్రజలు అమరులకు ప్రణమిల్లారు. అక్కడి నుంచి ప్రారంభమైన కొవ్వొత్తుల ర్యాలీ సెక్రటేరియట్ దగ్గరున్న అమరజ్యోతి వరకు సాగింది. కేటీఆర్, హరీశ్ వంటి నేతలు జ్యోతులతో ముందు నడువగా, జనసందోహం వారిని అనుసరించింది. దారిపొడవునా 'జై తెలంగాణ' నినాదాలు మార్మోగాయి. మరోవైపు శనివారం గన్‌పార్క్‌లో కేసీఆర్ కార్యక్రమం ఉన్నదని తెలిసినా ముందురోజే కంచెలు నాటిన కాంగ్రెస్ సర్కార్.. కొవ్వొత్తుల ర్యాలీ సందర్భంగా ట్రాఫిక్ మళ్లించకపోవడంపైనా విమర్శలు వస్తున్నాయి. › 7

# క్షమాపణ వేడుకున్నాకే..

## నాటి బలిదానాలకు కాంగ్రెస్ పశ్చాత్తాపం ప్రకటించాలి.. వేడుకలు జరిపే అర్హత ఆ పార్టీకి లేదు

## సీఎం రేవంత్‌కు కేసీఆర్ బహిరంగ లేఖ.. కాంగ్రెస్ తీరుపై నిరసన.. ప్రభుత్వ వేడుకలకు దూరం

- తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ దయాభిక్ష కాదు
- కాంగ్రెస్ హత్యాకాండకు గుర్తు అమరుల స్థూపం
- ఆవిష్కరణనూ అడ్డుకున్న కర్కశత్వం మరుస్తమా?
- ఆరు నెలల్లోనే అస్తవ్యస్తమైన తెలంగాణ రాష్ట్రం
- ధాన్యం కొనక, విత్తనాలు అందక రైతుల అరిగోస
- ప్రజాపాలనలో ప్రజల వెతలు.. ప్రశ్నిస్తే దాడులు
- తెలంగాణ అస్తిత్వ చిహ్నాలనూ అవమానిస్తున్నరు
- సీఎం రేవంత్‌కు లేఖలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

*కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాల పర్యవసానంగా ఆవేశంతో వందలాదిమంది యువకులు ప్రాణత్యాగాలకు పాల్పడ్డారు. ఇందుకుగాను, మీరు గానీ మీ పార్టీ గానీ ఏనాడూ పశ్చాత్తాపాన్ని ప్రకటించలేదు. తెలంగాణ ప్రజలను క్షమాపణలు వేడుకోలేదు. పైగా దయతో మేమే తెలంగాణ ఇచ్చామని అహంభావ ధోరణిని ప్రదర్శిస్తూ ఉద్యమాన్ని, అమరుల త్యాగాన్ని అవమానిస్తున్నారు. ఇది గర్హనీయం. ఈ రకమైన వైఖరిని మార్చుకోనప్పుడు మీరు చేసే ఉత్సవాలకు సార్థకత ఏముంటుంది? ఇప్పటికైనా చారిత్రక సత్యాల వక్రీకరణ మాని చేసిన తప్పులకు తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పండి.*

*- సీఎం రేవంత్‌కు లేఖలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్*

› 2



గన్‌పార్క్‌లోని తెలంగాణ అమరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్ర సాధకుడు, తొలి సీఎం కేసీఆర్. చిత్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎంపీ నామా, ఎమ్మెల్సీ సిరికొండ, నేతలు సంతోష్, తలసాని, శ్రీనివాస్‌గౌడ్, కౌశిక్‌రెడ్డి, బాజిరెడ్డి, సునీత, రాజయ్య తదితరులు



## ఉమ్మడి ముచ్చట ముగిసినట్టే

**ఆంధ్రప్రదేశ్‌తో తెగిన 'ఉమ్మడి' బంధం**

**పదేండ్ల ఉమ్మడి రాజధానికి ముగిసిన గడువు**

**వీడిన కొన్ని విభజన చట్టంలోని చిక్కుముడులు**

హైదరాబాద్, జూన్ 1 (నమస్తే తెలంగాణ): ఆంధ్రప్రదేశ్‌తో తెలంగాణకు ఉన్న ఉమ్మడి రాజధాని బంధం తెగిపోయింది. పదేండ్ల ఉమ్మడి కథ ముగిసింది. జూన్ 2న తెలంగాణ స్వరాష్ట్రంగా ఆవిర్భవించిన విషయం తెలిసిందే. రాష్ట్రం విభజన జరిగి శనివారానికి పదేండ్లు పూర్తయ్యాయి. దీంతో ఉమ్మడి రాష్ట్రం కథకు శాశ్వత ముగింపు పడింది. రాష్ట్ర విభజన చట్టంలో హైదరాబాద్‌ను తెలంగాణకు శాశ్వత రాజధానిగా, ఏపీ రాష్ట్రానికి పదేండ్ల పాటు తాత్కాలిక, ఉమ్మడి రాజధానిగా కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ గడువు శనివారంతో ముగిసింది. ఇక నుంచి హైదరాబాద్ తెలంగాణకు శాశ్వత రాజధానిగా కొనసాగనున్నది. విభజన చట్టం సెక్షన్-8 ప్రకారం హైదరాబాద్ ఉమ్మడి రాజధాని ప్రాంతంలో పౌరుల రక్షణ బాధ్యతను గవర్నర్‌కు అప్పగించారు. దీంతోపాటు, ఉమ్మడి రాజధానిలో నివసించే ప్రజల ప్రాణ, ఆస్తి, రక్షణ భద్రతలను కాపాడే బాధ్యతలను గవర్నర్ చేతికిచ్చారు. తాజాగా ఈ గడువు ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వ చేతికి ఈ బాధ్యత అందుతుంది. ఇప్పటికే అత్యంత కీలకమైన ఉమ్మడి హైకోర్టు › 6వ పేజీలో

## గ్రూప్-1 ప్రిలిమ్స్‌పై గందరగోళం

**వాయిదా కోరుతున్న అభ్యర్థులు**

**స్పందించని టీఎస్‌పీఎస్సీ** › 6

## ఈ నెలలోనే టీచర్ల బదిలీలు

**ఎన్నికల కోడ్ ముగియగానే** › 6

**షెడ్యూల్ ప్రకటించే అవకాశం**







# ఎగ్జిట్‌పోల్స్ ఏకపక్షం

**ఎన్డీయేకు మెజారిటీ సీట్లు ఇచ్చిన సంస్థలు**

**క్షేత్రస్థాయి పరిస్థితులతో కుదరని పొంతన**

**గుంభనంగా ఓటర్లు.. ప్రజానాడి దొరకలేదా?**

**'ఎగ్జాక్ట్ పోల్స్' కాదంటున్న విశ్లేషకులు**



*సార్వత్రిక సమరం ముగిసింది. ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలు శనివారం వెలువడ్డాయి. దేశంలో మరోసారి ఎన్డీఏ అధికారంలోకి వచ్చే అవకాశం ఉన్నదని మెజారిటీ సంస్థలు తేల్చాయి. అయితే, ఎగ్జిట్ పోల్స్ క్షేత్రస్థాయి పరిస్థితులకు అద్దం పట్టాయా? అంటే అనుమానమే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఓటర్లు ఈసారి ఎవరికి ఓటు వేశామనే విషయాన్ని బయటపెట్టకుండా గుంభనంగా ఉండటం, ఏజెన్సీల భయాలు కూడా ఎగ్జిట్ పోల్స్‌లో అసలు ప్రజానాడి వెల్లడి కాకపోవడానికి కారణాలని విశ్లేషిస్తున్నారు.* › 10

## ఎటూ తేలని ఏపీ సంగతి

**టీడీపీకి కొన్ని, వైసీపీకి మరికొన్ని సర్వేల మొగ్గు**

**లోక్‌సభ ఫలితాల్లో కూటమికి అనుకూలం** › 6

## బీఆర్ఎస్‌కే ఎక్కువ సీట్లు

**కంటోన్మెంట్, ఎమ్మెల్సీలూ కారువే**

**సీప్యాక్ సర్వే సంస్థ అంచనా**

**అసెంబ్లీ ఎన్నికల్లో తప్పని లెక్క**

**బీజేపీకే ఎక్కువ సీట్లన్న మిగతా సర్వేలు**



కరెంటు కోతలను నిరసిస్తూ బాచుపల్లి సబ్‌స్టేషన్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి ఆందోళనకు దిగిన వివిధ కాలనీల ప్రజలు

## కరెంట్ కోతలపై అర్ధరాత్రి ధర్నా

- **కాంగ్రెస్ సర్కారు తీరుపై జనాగ్రహం.. ఆందోళన** › 6
- **హైదరాబాద్ బాచుపల్లి సబ్ స్టేషన్‌వద్ద స్థానికుల ధర్నా**
- **పలు కాలనీల్లో మూడు గంటలపాటు నిలిచిన విద్యుత్తు**
- **నిరసనతో దిగివచ్చిన సిబ్బంది.. సరఫరా పునరుద్ధరణ**

### కరెంటు కోతలపై నెటిజన్ల ఆగ్రహం

- **ప్రభుత్వానికి వ్యతిరేకంగా 'ఎక్స్'లో పోస్టుల వెల్లువ**

## చెప్పులు క్యూలో పెడితే విత్తనాలు వస్తయా?



**రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్తు కోతల్లేవ్**

ఒక కంపెనీ విత్తనాలే కావాలంటే ఎట్లా!

విత్తనాలు, ఎరువులకు కొరతేమీ లేదు

కోడ్ ఉండటం వల్లే గన్‌పార్క్‌కు వెళ్లలేదు

అమరుల స్థూపానికి ముళ్ల కంచె అబద్ధం

కాకతీయులను రాజులుగానే చూస్తా

పాకిస్థాన్ స్వాతంత్ర్య వేడుకలు జరిపినట్టు ఒకరోజు ముందే బీఆర్ఎస్ దశాబ్ది వేడుక

అర్హులైన రైతులకే రైతు భరోసా సాయం

కాంగ్రెస్‌కు 9-12 లోక్‌సభ సీట్లు: రేవంత్

హైదరాబాద్, జూన్ 1 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఎక్కడా విత్తనాల కొరత లేదని, కొన్నిచోట్ల రైతులు ఒకే కంపెనీకి చెందిన విత్తనాలు కావాలనుకోవడం వల్ల సమస్య వస్తున్నదని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. స్టాక్ లేనప్పుడు క్యూలో చెప్పులు పెడితే విత్తనాలు వస్తాయా? అని ప్రశ్నించారు. డిమాండ్‌కు అదనంగా 10శాతం విత్తనాలు, ఎరువులను అధికంగా అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్తు కొరత లేదని, అక్కడక్కడ కరెంట్‌కు అంతరాయం కలుగుతున్నది తప్ప కోతలు ఉండటం లేదని పేర్కొన్నారు. శనివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియాతో చిట్‌చాట్ › 7వ పేజీలో